క్లుప్తంగా

ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు



గ్యాస్ కనెక్షన్ అందిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ

మామిడికుదురు: ప్రధానమంత్రి గరీబ్ యోజనలో భాగంగా పెదపట్నంలంకలో గురువారం 84 మందికి ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందించారు. ఇక్కడి గ్రామ పంచాయతీ వద్ద జరిగిన సమావేశంలో సర్పంచ్ సుందరనీడి చిన్ని, ఎంపీటీసీ సభ్యుడు కొమ్ముల జంగమయ్య లబ్ధిదారులకు వీటిని పంపిణీ చేశారు. బీజేపీ నాయకులు వేగి వెంకటేశ్వరరావు, కటికిరెడ్డి తమ్మయ్యానాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి



ప్రోత్సాహకాలు అందిస్తున్న సీఈఓ శాంతి

మామిడికుదురు: విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని శరత్‌చంద్ర ఫౌండేషన్ సీఈఓ కొమ్ముల రాణి సూచించారు. పెదపట్నంలంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన సమావేశంలో 2022–23 విద్యా సంవత్సరంలో 5 నుంచి 10వ తరగతి వరకు ప్రతిభ చూపిన 15 మంది విద్యార్థులకు ఫౌండేషన్ ద్వారా రూ.21,600 నగదు ప్రోత్సాహకాలను రాణి అందించారు.

అంధులకు చేయూత

కొత్తపేట: రావులపాలెం శుభోదయ అంధ విద్యాలయానికి చెందిన విద్యార్థుల సంక్షేమానికి స్థానిక ప్రియదర్శినీ బాలవిహార్ విద్యార్థులు ఆర్థిక సాయం చేశారు. అంధ విద్యాలయానికి చెందిన ఐదుగురు విద్యార్థులు ప్రియదర్శినీ బాలవిహార్‌లో తమ సుమధుర గాత్రంతో సంగీత విభావరి నిర్వహించారు. ఈ సందర్భంగా అంధుల సంక్షేమానికి ఆ పాఠశాల విద్యార్థులు రూ.27,862 సేకరించగా ప్రియదర్శినీ కరస్పాండెంట్ అద్దంకి బుద్ధచంద్రదేవ్ తన వ్యక్తిగతంగా రూ.2,138 కలిపి మొత్తం రూ.30 వేలు అంధుల పాఠశాల ప్రతినిధి సయ్యద్ అస్మిన్‌కు అందజేశారు.

నేడు విద్యుత్ అంతరాయం

మలికిపురం: కరవాక– గొల్లపాలెం, గూడపల్లి– కేశనపల్లి 11 కేవీ కొత్త ఫీడర్ బైఫిరికేషన్ పనుల నిమిత్తం శుక్రవారం గొల్లపాలెం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుంది. ఈ విషయాన్ని ఆ శాఖ అమలాపురం ఈఈ ఎం.రవికుమార్ తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ అంతరాయం ఉంటుంది.

నిత్యాన్నదానానికి విరాళం

మామిడికుదురు: అప్పనపల్లి శ్రీబాల బాలాజీ స్వామి సన్నిధిలో అమలు చేస్తున్న నిత్యాన్నదాన ట్రస్టుకు మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురానికి చెందిన రాయుడు కృష్ణారావు, లక్ష్మీప్రసాదవేణి గురువారం రూ.15 వేలు విరాళంగా సమర్పించారు.

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

మామిడికుదురు: స్థానిక బాలుర వసతి గృహానికి చెందిన 74 మంది విద్యార్థులకు గురువారం వైద్య పరీక్షలు చేశారు. నగరం పీహెచ్‌సీ వైద్యాధికారి కేజే ప్రశాంత్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందించారు. సీహెచ్‌ఓ కేఎస్ సత్యవతి, సూపర్‌వైజర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

రోడ్డు పనుల పరిశీలన

అయినవిల్లి: స్థానిక సొసైటీ భవనం నుంచి ముక్తేశ్వరం వైవీఎస్ బీఆర్ఎం కళాశాల వరకూ ఉన్న రోడ్డును బీటీ రోడ్డుగా అభివృద్ధి చేస్తున్నారు. ఈ పనులను గురువారం జెడ్పీటీసీ సభ్యుడు గన్నవరపు శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు పరిశీలించారు.

న్యాయ సేవల దినోత్సవం

రాజోలు: జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని గురువారం రాజోలు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, సీనియర్ సివిల్ జడ్జి ఎం.ప్రమీలారాణి ఆధ్వర్యంలో రాజోలు పంచాయతీ వద్ద న్యాయ అవగాహన సదస్సు జరిగింది. జూనియర్ సివిల్ జడ్జి కె.హిమబిందు మాట్లాడుతూ క్రిమినల్ చట్టాల గురించి వివరించారు. అడిషనల్ పీపీ దిగుమర్తి భాస్కరరావు, న్యాయవాదులు జి.రజిత, యాలంగి రమేష్, పంచాయతీ కార్యదర్శి రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ప్రాజెక్ట్

అంబాజీపేట: నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి పోటీలకు తొండవరం జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని ఎం.నమిత ప్రాజెక్టు ఎంపికైనట్లు హెచ్ఎం పీవీ కేశవాచార్యులు గురువారం తెలిపారు. విచక్షణా రహితంగా పురుగు మందులు వాడితే పంట నాణ్యత, భూసారం క్షీణిస్తుందని, వెల్లుల్లి ఆయిల్, వేప నూనె ప్రకృతి సంబంధ మందులు వాడి పంటలను కాపాడవచ్చనని ప్రాజెక్ట్ ద్వారా నిరూపించింది.

ఐరన్ సిరప్స్ అందజేత

ఆలమూరు: మండలంలోని వివిధ అంగన్‌వాడీ కేంద్రాలు, ఎంపీపీ పాఠశాలల్లో విద్యార్థులకు గురువారం ఐరన్ సిరప్స్ అందజేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎనిమియా ముక్తిభారత్‌లో భాగంగా చొప్పెల్ల, పెదపళ్ల పీహెచ్‌సీ వైద్యాధికారులు డి.సువర్చలాదేవి, పి.భవానీ శంకర్ ఆధ్వర్యంలో ఈ డ్రాప్స్ అందజేశారు.



కొత్తపేటలో పథకాల లబ్ధి వివరాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి



మాచవరంలో పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు



వీపీ మెరకలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరప్రసాదరావు



మగటపల్లి సభలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు అంజిబాబు

జగన్ పాలనతో సరికొత్త అధ్యాయం

- ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి
- కొత్తపేటలో 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం

కొత్తపేట: రాష్ట్రంలో ప్రజల వద్దకే పరిపాలన తీసుకొచ్చి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సరికొత్త అధ్యాయాన్ని లిఖించారని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. కొత్తపేట సచివాలయం–1 వద్ద గురువారం ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ పరిధిలో పథకాల ద్వారా డీబీటీ కింద ప్రజలకు కలిగిన లబ్ధిని డిస్‌ప్లే చేయగా ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ గత టీడీపీ పాలకులు ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కితే, నేటి జగన్ ప్రభుత్వం అధికారం చేపట్టిన మరుక్షణం నుంచే హామీలను అమలు చేయడం ప్రారంభించిందన్నారు. ఈ నాలుగున్నరేళ్లలో విప్లవాత్మక పాలన ద్వారా అనేక మందికి లబ్ధి చేకూరిందన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని గృహసారథులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం ర్యాలీగా పాత బస్టాండ్ సెంటర్‌కు చేరుకుని వైఎస్సార్ విగ్రహం వద్ద పార్టీ పతాకాన్ని జగ్గిరెడ్డి ఆవిష్కరించారు. అముడ చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు, ఎంపీపీ మార్గన గంగాధరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు గూడపాటి రమాదేవి, మండల పార్టీ అధ్యక్షుడు ముత్యాల వీరభద్రరావు, సర్పంచ్ రెడ్డి చంటి, వానపల్లి దేవస్థానం చైర్మన్ కామిశెట్టి అమ్మన్న, సలాది బ్రహ్మాజీ పాల్గొన్నారు.

పేదలను లక్షాధికారులను చేసింది జగనన్నే..

అంబాజీపేట: ఎన్నడూ లేని విధంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేదలను లక్షాధికారులుగా మార్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు వాసంశెట్టి చినబాబు ఆధ్వర్యంలో మాచవరం శివారు పోతాయిలంకలో నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు, గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని కోరారు. అనంతరం పార్టీ జెండాను ఎమ్మెల్యే చిట్టిబాబు, పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు పెనుమత్స చిట్టిరాజు ఆవిష్కరించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ వేటుకూరి వెంకట్రాజు, వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు, సొసైటీ అధ్యక్షుడు దొమ్మేటి సత్యమోహన్, వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, ఎంపీటీసీలు మట్టా పార్వతి, ప్రశాంత్ పాల్గొన్నారు.

పి.గన్నవరం: దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. కె.ఏనుగుపల్లిలో సర్పంచ్ తోలేటి బంగారునాయుడు అధ్యక్షతన 'ఆంధ్రాకు సీఎం జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ పతాకాన్ని చిట్టిబాబు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా 838 మంది లబ్ధిదారులకు పథకాల రూపేణా ఆర్థిక సాయంతో పాటు, అభివృద్ధి పనులకు ప్రభుత్వం రూ.17.63 కోట్ల మేర ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. దీనికి సంబంధించిన ఫ్లెక్సీని చిట్టిబాబు ఆవిష్కరించారు. ఎంపీడీఓ ఎం.భారతి, పార్టీ నాయకులు కొండేటి వెంకటేశ్వరరావు, అడ్డగళ్ల వెంకట సాయిరామ్, సాధనాల రమేష్, దొమ్మేటి దుర్గారావు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి జగన్: ఎమ్మెల్యే రాపాక

మలికిపురం: సంక్షేమ సారథిలా సీఎం జగన్ ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. రామరాజులంకలో ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకుందామన్నారు. సర్పంచ్ కాకర శ్రీను, ఏఎంసీ వైస్ చైర్మన్ సుంకర బాబ్జి, మండల పార్టీ అధ్యక్షుడు అడబాల బ్రహ్మాజీ పాల్గొన్నారు.

సఖినేటిపల్లి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. వీవీ మెరక సచివాలయం–1 వద్ద ఎంపీడీఓ జి.భీమారావు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో మన రాష్ట్రం దేశంలోనే ముందంజలో ఉందన్నారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా పథకాలు అర్హుల ఇంటికే చేరుతున్నాయన్నారు. ఎంపీటీసీ ఆంజనేయులు ఇంటి వద్ద వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. సచివాలయం–1 వద్ద సంక్షేమ పథకాల బోర్డుతో పాటు మొత్తం లబ్ధిదారుల సంఖ్య, ప్రతి పథకానికి పంపిణీ చేసిన మొత్తాన్ని హైలెట్ చేస్తూ డిస్‌ప్లే బోర్డును ఎంపీడీఓ భీమారావు, తహసీల్దార్ రామకుమారి ఆవిష్కరించారు. సర్పంచ్ ఓగూరి రత్నకుమారి, ఉప సర్పంచ్ చెంపాటి రామకృష్ణంరాజు, జెడ్పీటీసీ సభ్యురాలు దొండపాటి అన్నపూర్ణ, ఎంపీపీ మల్లిబాబు, ఎంపీటీసీ సభ్యులు ఇంజేటి కృష్ణవేణి, కొల్లాబత్తుల శుభాకర్, పార్టీ మండల అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఆలమూరు: పథకాలు కొనసాగాలంటే మళ్లీ సీఎంగా జగన్‌ను ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జెడ్పీటీసీ తోరాటి సీతామహాలక్ష్మి అన్నారు. పార్టీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం మడికిలో జరిగింది. ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలంతా గ్రామ సచివాలయం–3లో పల్లెనిద్ర చేసి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ యు.లక్ష్మీమౌనిక, చెల్లుబోయిన శ్రీనివాసు, పడమట రాంబాబు, పీఏసీఎస్ అధ్యక్షుడువెంకన్న, సర్పంచులు పాల్గొన్నారు.

రావులపాలెం: ప్రజా సంక్షేమానికి బాటలు వేస్తున్న జగన్ మళ్లీ రాష్ట్రానికి సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని వైఎస్సార్ సీపీ మండల బూత్ కన్వీనర్ కర్రి గోవింద కృష్ణారెడ్డి అన్నారు. రావులపాలెం సచివాలయం–2 పరిధిలో ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని సర్పంచ్ తాడేపల్లి నాగమణి, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక గంగదొడ్డి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో నేతలు సచివాలయం–2 పరిధిలో జరిగిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. స్థానిక రెడ్డి కల్యాణ మండపం ఆవరణకు వచ్చి నాయకులు నిద్రకు ఉపక్రమించారు. జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ బొక్కా ప్రసాద్, సర్పంచ్ తాడేపల్లి నాగమణి, గొలుగూరి మునిరెడ్డి పాల్గొన్నారు.

మామిడికుదురు: వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మగటపల్లికి రూ.29.56 కోట్ల మేర ఆర్థిక ప్రయోజనం చేకూరిందని జెడ్పీటీసీ సభ్యుడు కశిరెడ్డి అంజిబాబు అన్నారు. మగటపల్లిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే సమావేశం జరిగింది. దీనికి సర్పంచ్ సూరిశెట్టి లక్ష్మి అధ్యక్షత వహించారు. నేరుగా నగదు జమ చేయడం ద్వారా మగటపల్లి గ్రామానికి రూ.22.22 కోట్ల మేలు జరిగిందని పార్టీ నేతలు రాపాక వెంకట్‌రామ్, సూరిశెట్టి బాబి తెలిపారు. గ్రామంలో రూ.2.85 కోట్లతో అభివృద్ధి పనులు నిర్వహించామన్నారు. ఇతర పథకాల ద్వారా రూ.4.48 కోట్ల ఆర్థిక సహాయం అందిందన్నారు. పార్టీ నేత బండారు పండు స్వగృహం వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. నాయకులు భూపతిరాజు సత్తిబాబురాజు, బొలిశెట్టి భగవాన్, బండారు కాశీ పాల్గొన్నారు.

ఆత్రేయపురం: మెర్లపాలెంలో ఏపీ జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల బోర్డును ఈఓపీఆర్‌డీ డి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జెడ్పీటీసీ బోణం సాయిబాబు, ఎంపీడీఓ నాతిబుజ్జి, ఏఎంసీ మాజీ చైర్మన్ ముదునూరి రామరాజు, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కప్పల శ్రీధర్, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కనుమూరి శ్రీనివాసరాజు, కొల్లి శ్యామ్‌సన్ ఆవిష్కరించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ మెర్లపాలెంలో డీబీటీ, నాన్ డీబీటీ కింద రూ.22.48 కోట్లతో పథకాలు, అభివృద్ధి పనులకు రూ 4.88 కోట్లు ప్రభుత్వం అందించిందన్నారు. మాజీ సర్పంచ్ జంపన సుబ్బరాజు, త్రిమూర్తులు, గంటి నాగేశ్వరరావు, సర్పంచ్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అయినవిల్లి: వివిధ పథకాల ద్వారా వీరవల్లిపాలెం అభివృద్ధికి రూ.28 కోట్లు చేకూరినట్లు మండల ప్రత్యేక అధికారి వై.సత్యనారాయణ, ఎంపీడీఓ తాడి శ్రీవెంకటాచార్య తెలిపారు. ఆ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కుడుపూడి విద్యాసాగర్, గ్రామ శాఖ అధ్యక్షుడు మేడిశెట్టి రాజా, గుత్తుల నాగబాబు, దామిశెట్టి బుజ్జి, రాంబాబు, కొండేటి వికాస్ ఉన్నారు.



రావులపాలెంలో నిద్ర చేస్తున్న నాయకులు



మెర్లపాలెం సమావేశంలో మాట్లాడుతున్న శ్రీధర్



వీరవల్లిపాలెంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు



మడికిలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నేతలు

బాణసంచా తయారీలో జాగ్రత్తలు పాటించాలి

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- ఆర్డీఓ ముక్కంటి, డీఎస్పీ రమణ



కొత్తపేటలో వ్యాపారులకు సూచనలిస్తున్న ఆర్డీఓ ముక్కంటి, డీఎస్పీ రమణ

కొత్తపేట: దీపావళి బాణసంచా తయారీ, హోల్‌సేల్, రిటైల్ విక్రయ కేంద్రాల వద్ద నిబంధనలు విధిగా పాటించాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని ఆర్డీఓ ఎం.ముక్కంటి హెచ్చరించారు. ఈ నెల 12న దీపావళి సందర్భంగా ఇప్పటికే బాణసంచా తయారీ కేంద్రాల్లో వివిధ బాణసంచా విక్రయిస్తుండగా, పలు హోల్‌సేల్ షాపుల్లో బాణసంచా నిల్వలు దిగుమతి చేసి విక్రయాలు సాగిస్తున్నారు. దీపావళికి మూడు రోజుల ముందు తాత్కాలిక లైసెన్స్‌లతో రిటైల్ వ్యాపారులు విక్రయాలు జరుపుతారు. ఈ నేపథ్యంలో డివిజన్‌లో రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక అధికారులు జాయింట్ తనిఖీల్లో భాగంగా గురువారం ఆర్డీఓ ముక్కంటి, డీఎస్పీ కేవీ రమణ అధికారులతో కలసి కొత్తపేటలో బాణసంచా తయారీ, విక్రయ కేంద్రాలను తనిఖీ చేశారు. కేంద్రాల లైసెన్స్‌లు, బాణసంచా పరిమితి, నిబంధనలు పాటిస్తున్నారా తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం విలేకరులతో వారు మాట్లాడుతూ గతంలో ప్రమాదకర సంఘటనలను దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యలు చేపడుతున్నామన్నారు. గతంలో స్థానిక బాణసంచా తయారీ కేంద్రంలో జాగ్రత్తలు తీసుకోకపోవడంతో విస్ఫోటనం జరిగి నలుగురు సిబ్బంది, గతేడాది మూలస్థానంలో ఇద్దరు మృతి చెందిన విషయాన్ని తెలిపారు. అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా స్థానిక అధికారులు జాయింట్ ఆపరేషన్ నిర్వహిస్తున్నామన్నారు. ఏ చిన్న ప్రమాదం సంభవించకుండా, ప్రాణ, ఆస్తినష్టం కలగకుండా తయారీ, హోల్‌సేల్ కేంద్రాల్లో నిర్వాహకులు నిబంధనలు విధిగా పాటించాలని సూచించారు. లైసెన్స్ లేని తయారీదారులు అనధికారికంగా తయారు చేయడం లేదా ఎక్కడి నుంచో సరకు తెచ్చి వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. హోల్‌సేల్ వ్యాపారులు లైసెన్స్ పరిమితికి మించి సరకుతో ఉన్నా, అనధికారిక గోడౌన్‌లలో నిల్వలున్నా సరకు సీజ్ చేస్తామని, సంబంధిత లైసెన్స్ రద్దు చేసి నిర్వాహకులను అరెస్టు చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీలు కొనసాగుతూనే ఉంటాయని తెలిపారు. తహసీల్దార్ జీడీ కిశోర్‌బాబు, ఎస్సై వి.మణికుమార్ తదితరులు ఉన్నారు.

పేదలకు గూడు కల్పించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి
- పలివెలలో 456 మందికి స్థలాల అప్పగింత



పలివెలలో ఇళ్ల స్థలాలు అప్పగిస్తున్న ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

కొత్తపేట: పేదలకు ఇళ్ల స్థలాలు అందించి స్థిరాస్తి కల్పించడమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. పలివెల పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో భూములు సేకరించగా ఏ ప్రాంతం వారికి ఆ ప్రాంతంలోనే ఇళ్ల స్థలాలు కేటాయించారు. ఆ విధంగా ఆరు లేఅవుట్లలో 638 మంది మహిళలకు గాను ఐదు లేఅవుట్లలో 456 మందికి ఇళ్ల స్థలాల అప్పగింత కార్యక్రమం గురువారం ఎంపీపీ మార్గన గంగాధరరావు ఆధ్వర్యంలో జరిగింది. అరుంధతీయపేట, చినపేట, పెదపేట, పూజారిపాలెం, చౌదరిపురంలో ఆయా ప్రాంత మహిళలకు స్థలాలను ఎమ్మెల్యే జగ్గిరెడ్డి అందించారు. లబ్ధిదారులకు పట్టాతో పాటు జగ్గిరెడ్డి వ్యక్తిగతంగా పసుపు, కుంకుమ, గాజులు, రవిక అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో, మళ్లీ ప్రస్తుత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలోనే పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చామన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో స్థలాలు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. నియోజకవర్గంలో 343.98 ఎకరాల భూమి సేకరించి 17,190 మందికి, ఈ మండలంలో 3,980 మందికి పట్టాలుగా ఇవ్వడం సరికొత్త రికార్డు అని అన్నారు. ప్రతి స్థలం రూ.10 లక్షల విలువ చేస్తుందన్నారు. దీనిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు కోర్టులకు వెళ్లి అడ్డంకులు సృష్టిస్తున్నాయని అన్నారు. ఆ విధంగా ఇక్కడ 182 మందికి కేటాయించిన లేఅవుట్‌కు సంబంధించి అడ్డుపడ్డారని, త్వరలోనే దానిని క్లియర్ చేసి లబ్ధిదారులకు స్థలాలు అప్పగిస్తామన్నారు. ఆర్డీఓ ఎం.ముక్కంటి, ఎంపీపీ మార్గన గంగాధరరావు, జెడ్పీటీసీ గూడపాటి రమాదేవి, సర్పంచులు రెడ్డి చంటి, సాగి బంగార్రాజు, ఎంపీటీసీ సభ్యురాలు గునిపే శ్యామల, గ్రామ పార్టీ అధ్యక్షుడు తులా సూరిబాబు, దేవస్థానం చైర్మన్ భమిడిపాటి దుర్గాలక్ష్మీనారాయణ, చప్పిడి సాయిబాబు, పానుగుపాటి సత్యనారాయణ పాల్గొన్నారు.

పథకాల అమలుకు అధిక ప్రాధాన్యం



బ్రోచర్ అందిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాదరావు

సఖినేటిపల్లి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, అందుకే ప్రజలంతా బ్రహ్మరథం పడుతున్నారని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. గురువారం సఖినేటిపల్లి లాకుపేటలో ఎమ్మెల్యే రాపాక, ఆయన తనయుడు వెంకట్‌రామ్‌తో కలసి అధికారులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బందితో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకూ వెళ్లి సీఎం జగన్ పాలనలో ఆయా కుటుంబాలకు అందించిన సంక్షేమ ఫలాలు వివరించే బ్రోచర్లను ఎమ్మెల్యే అందజేశారు. సాంకేతిక కారణాల రీత్యా అర్హులకు పథకాలు అందకపోతే వాటి పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే వరప్రసాదరావు మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేస్తున్న సీఎం జగన్ ప్రభుత్వం పట్ల ప్రజలు ఎంతో నమ్మకంతో ఉన్నారన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు దొండపాటి అన్నపూర్ణ, సర్పంచ్ గొల్లమందల చిట్టిబాబు, ఎంపీపీ వీరా మల్లిబాబు, వైస్ ఎంపీపీ రాపాక దీవెనకుమారి, ఎంపీటీసీ సభ్యుడు నల్లి రత్నకుమార్, కోఆప్షన్ సభ్యుడు బళ్ల నోబుల్ ప్రభాకర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కొత్తపేటలో అభివృద్ధి కనిపించడం లేదా?

టీడీపీ వ్యాఖ్యలపై వైఎస్సార్ సీపీ నేతల ధ్వజం



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కొత్తపేట: గత టీడీపీ హయాంలో నియోజకవర్గ అభివృద్ధిని గాలికొదిలేసిన ఆ పార్టీ నేతలకు, ప్రస్తుత ప్రభుత్వంలో జరిగిన ప్రగతి కనిపించడం లేదని వైఎస్సార్ సీపీ నాయకులు ధ్వజమెత్తారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద అముడ చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు, ఎంపీపీ మార్గన గంగాధరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు గూడపాటి రమాదేవి, మండల పార్టీ అధ్యక్షుడు ముత్యాల వీరభద్రరావు విలేకరులతో మాట్లాడారు. కొత్తపేటలో ఏవిధమైన అభివృద్ధి జరగలేదంటూ టీడీపీ నాయకులు సోషల్ మీడియా వేదికగా వ్యాఖ్యానించడాన్ని వారు ఖండించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే జగ్గిరెడ్డి కృషి ఫలితంగా నియోజకవర్గ వ్యాప్తంగా అనేక రోడ్లను ఆధునీకరించారన్నారు. కొత్తపేటలో రూ.కోటితో కౌశిక రోడ్డు, కాపు కల్యాణ మండపం నుంచి సత్యా సెంటర్ వరకూ రూ.2 కోట్లతో సీసీ రోడ్డు, కమ్ డ్రైన్ నిర్మించి ఎన్నో ఏళ్లుగా ఉన్న స్థానికుల సమస్యను పరిష్కరించారన్నారు. ఇలా అనేక అభివృద్ధి పనులు చేశారన్నారు. త్వరలోనే కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ సెంటర్ తీసుకురానున్నారని వివరించారు. టీడీపీ నాయకులు కళ్లుండి కబోదుల్లా మాట్లాడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు నెల్లి లక్ష్మీపతిరావు, అవిడి సర్పంచ్ రెడ్డి చంటి తదితరులు పాల్గొన్నారు.

భూములకు రక్షణ కల్పించండి

సఖినేటిపల్లి: తీర ప్రాంతాల్లోని దళితుల భూములకు రక్షణ కల్పించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘ నియోజకవర్గ మహాసభ విజ్ఞప్తి చేసింది. గురువారం అంతర్వేదిపాలెంలో గెద్దం ప్రభాకర్‌రావు అధ్యక్షతన సమావేశం జరిగింది. చమురు అన్వేషణ పేరుతో ఏపీ ఆర్ అనే బినామీ కంపెనీ సొసైటీలకు చెందిన భూములను అన్యాయంగా లాగేసుకోవడానికి ప్రయత్నిస్తోందని సమావేశం ఆరోపించింది. సీపీఐ జిల్లా కార్యదర్శి కె.సత్తిబాబు, నియోజకవర్గ కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్, జంపన ప్రసాదరావు ప్రసంగించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా దొండపాటి నరసింహారావు, అధ్యక్షుడిగా డి.బుజ్జిరాజు, ప్రధాన కార్యదర్శిగా గెద్దం ప్రభాకర్‌రావు తదితరులను ఎన్నుకున్నారు.

నేడు మడికిలో గడప గడపకూ..

ఆలమూరు: మడికిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం జరుగుతుందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు, ఎంపీడీఓ కె.జాన్‌లింకన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు.

ఇళ్ల స్థలాల నిర్ణయం హర్షణీయం

అంబాజీపేట: జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు మంత్రి వర్గం ఆమోదించడం హర్షణీయమని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకుడు, కాకినాడ జిల్లా అధ్యక్షుడు వాతాడ నవీన్‌రాజు అన్నారు. అంబాజీపేటలో ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం.శ్రీనివాస్ అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి జర్నలిస్టు యూనియన్ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు.

ఇద్దరి అరెస్ట్

అంబాజీపేట: ఓ యువతి ఆత్మహత్య చేసుకుని మృతి చెందడానికి కారకులైన ఇద్దరు యువకులను అరెస్ట్ చేసినట్లు అంబాజీపేట ఎస్సై ఎ.చైతన్యకుమార్ గురువారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. గత నెల 24న పుల్లేటికుర్రు శివారు కొల్లివారిపేటకు చెందిన చీకరమిల్లి సిరి (19) అదృశ్యమై వైనతేయ గోదావరి నదిలో శవమై తేలిన సంగతి తెలిసిందే. ఆ యువతి మృతికి కారకులైన కొల్లివారిపేటకు చెందిన అంబటి భానుప్రసాద్, ఇందిరా నగర్‌కు చెందిన బట్టు కిరణ్‌కుమార్‌లను గురువారం అరెస్ట్ చేసి అమలాపురం కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్సై తెలిపారు.

వేధింపులపై కేసు

అయినవిల్లి: ఓ వివాహితను వరకట్నం కోసం వేధింపులకు గురిచేస్తున్న భర్త, అత్తమామలపై గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేష్‌బాబు తెలిపారు. తొత్తరమూడి జోగిరాజుపాలేనికి చెందిన మీసాల నాగవెంకట ధనలక్ష్మికి సత్యనారాయణకు 2014లో వివాహమైంది. వీరికి ముగ్గురు కుమార్తెలు. ఇటీవల భర్త సత్యనారాయణ, అత్త, మామలు వరకట్నం కోసం వేధింపులకు గురిచేస్తున్నట్లు ధనలక్ష్మి ఫిర్యాదుపై కేసు నమోదు చేశారు.

నేటి నుంచి ధర్మ ప్రచార వారోత్సవాలు

మామిడికుదురు: అప్పనపల్లి శ్రీబాల బాలాజీ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ధర్మ ప్రచార వారోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభమవుతాయని ఆలయ ఈఓ జి.మాధవి, ధర్మకర్తల మండలి చైర్మన్ చిట్టూరి రామకృష్ణ గురువారం తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం నగరం మొల్లేటివారి మెరక కనకదుర్గమ్మ ఆలయం వద్ద స్వామివారి కల్యాణం జరుగుతుందన్నారు. ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకూ అన్నమయ్య కీర్తనలు, భజనలు ఏర్పాటు చేశామన్నారు. అనంతరం స్వామివారి కల్యాణం ఉంటుందన్నారు. 11న మొగలికుదురు భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయం వద్ద, 13న పెదపట్నంలంక మహాలక్ష్మమ్మ ఆలయం వద్ద, 14న లూటుకుర్రు శివాలయం వద్ద, 15న మామిడికుదురు పార్వతీరామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద, 17న పాశర్లపూడిలంక చింతాలమ్మ ఆలయం వద్ద, 18న గోగన్నమఠం రామాలయం వద్ద ధర్మ ప్రచార వారోత్సవాలు నిర్వహిస్తామని చెప్పారు. దీనికి భారీ సంఖ్యలో భక్తులు హాజరుకావాలని కోరారు.

గర్భిణులకు క్రమం తప్పకుండా పరీక్షలు

మామిడికుదురు: గర్భిణులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఆయా పీహెచ్‌సీల వైద్యాధికారులు సూచించారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్‌లో భాగంగా నగరం పీహెచ్‌సీలో డాక్టర్ కేజే ప్రశాంత్ 27 మందికి, లూటుకుర్రు పీహెచ్‌సీలో డీవీ సత్యం ఆధ్వర్యంలో 25 మందికి పరీక్షలు చేశారు. గర్భిణులకు ఉచితంగా మందులు అందజేశారు.

పి.గన్నవరం: నాగుల్లంక పీహెచ్‌సీలో వైద్యాధికారి వై.శ్రీవల్లి ఆధ్వర్యంలో 42 మంది గర్భిణులకు వైద్య సేవలు అందించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సచివాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో తమ పేర్లు నమోదు చేయించుకుని మాతా శిశు సంరక్షణ కార్డులు పొందాలని సూచించారు. పాలకొల్లు బోళ్ల వీరాస్వామి సత్రం ఆధ్వర్యంలో గర్భిణులకు పౌష్టికాహారం అందజేశారు. ఎంపీహెచ్‌ఓ ఎ.నాగరాజు, పీహెచ్ఎన్ ఏకే దుర్గాబాయి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం పంపిణీ

మలికిపురం: గుడిమెళ్లంక శివారు టి.సావరంలో అనారోగ్యంతో బాధపడుతున్న తొమ్మిదో తరగతి విద్యార్థిని కడలి లక్ష్మీప్రసన్నకు శ్రీమహాత్మా జ్యోతీరావు పూలే గల్ఫ్ బీసీ సేవా సమితి సభ్యులు రూ.54 వేల సాయం గురువారం అందజేశారు. ఈ మేరకు పైమొత్తాన్ని ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో నుంచి గల్ఫ్ వెళ్లి ఉపాధి పొందుతున్న యూత్ సమకూర్చింది. దీనిని రాజోలు ఏఎంసీ చైర్మన్ గుబ్బల రోజారమణి బాధిత విద్యార్థినికి అందజేశారు. తాలూకా శెట్టిబలిజ సంక్షేమ సంఘ అధ్యక్షుడు దొమ్మేటి ఉమామహేశ్వరరావు, నాయకులు అనుచూరి రామపురుషోత్తం, గుబ్బల మనోహర్, గుబ్బల శ్రీనివాస్, వాసంశెట్టి రాధా, జీవీవీ సత్యనారాయణ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలకు నాగచైతన్య

రాజోలు: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కాకినాడలో జరిగిన పోటీల్లో చింతలపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన మాదాసి నాగచైతన్య ప్రతిభ చూపాడు. ఈ మేరకు గురువారం హెచ్ఎం దొంగ జానకీరామయ్య ఆధ్వర్యంలో నాగచైతన్యను అభినందించారు. అండర్–14 విభాగంలో ప్రతిభ చూపిన చైతన్య 11న బాపట్లలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. అతన్ని సర్పంచ్ మట్టా ప్రసన్నకుమారి, పీఎంసీ చైర్మన్ నల్లి నాగబాబు, కోచ్ జొన్నలగడ్డ గోపాలకృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయుడు చొప్పల చంద్రశేఖర్ అభినందించారు.